www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 13 ఏప్రిల్ 2025

5

చిత్తూరు

ఏటా నష్టాల సాగు..

మామిడి రైతు కష్టం పట్టించుకోని ప్రభుత్వం

ప్రజా దృష్టి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా మామిడి రైతు ఏటా నష్టపోవాల్సి వస్తోంది. మామిడి సీజన్ ప్రారంభానికి ముందు మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు, మామిడి రైతులు, రైతు సంఘాల నేతలతో ఉద్యానవన శాఖ సదస్సుల పేరుతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నా ఆమేరకు.. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం అవుతుంది. మామిడికి ప్రసిద్ధి చెందిన చిత్తూరు జిల్లా, మామిడి ఉత్పత్తుల నాణ్యతలో ఏమాత్రం తీసిపోనే విధంగా ఎగుమతులకు అనుకూలంగా ఉన్నప్పటికీ గుజ్జు పరిశ్రమల యజమానులు సిండికేట్ ధరలను అదుపు చేస్తూ మామిడి రైతులను నిలువునా ముంచేస్తున్నారంటూ రైతు సంఘాలు, మామిడి రైతులు గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం వీరిని అదుపు చేయడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తూ పరోక్షంగా గుజ్జు పరిశ్రమల యజమానులకు అండగా నిలుస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి.

జిల్లాలో దాదాపు 75 వేల మంది రైతులు మామిడి పంటపై ప్రధానంగా ఆధారపడి ఉన్నారని, దాదాపు 90వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు ఉండగా అందులో 70 వేల హెక్టార్ల వరకు మామిడి పంట సాగవుతోంది. గత 10 సంవత్సరాల కాలంలో చెరకు, వేరుశనగ రైతులు మామిడిపై అధిక దృష్టి సారించడంతో మామిడి పంట సాగు విస్తీర్ణం పెరిగింది. ఎంజిఎన్ ఆర్ఈజిఎస్ మామిడి విస్తీర్ణానికి దోహదపడింది. సంవత్సరం 10 నుండి 15 శాతం మామిడి పంట సాగు విస్తీర్ణం పెరుగుతోంది. ఆరికివైన, ఎంఐడిహెచ్ కింద రాష్ట్రంలో అత్యధికంగా జిల్లాకు రూ.20 కోట్లు ఆర్థిక సాయం అందిస్తున్న ప్రభుత్వం మామిడి రైతును ఆదుకునేలా మ్యాంగో బోర్డు ఏర్పాటు, గిట్టుబాటు ధర విషయంలో ఆలోచనలు చేయడం లేదు. కూటమి ప్రభుత్వంలో మ్యాంగో బోర్డు ఏర్పాటు పదేపదే చర్చకు వస్తున్నా కేంద్ర బడ్జెట్లో మ్యాంగో బోర్డు ఏర్పాటు ఊసే లేదు. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది 50 శాతం మామిడి దిగుబడి వచ్చే అవకాశం ఉన్నట్లు ఉద్యానవన శాఖ అంచనా వేస్తోంది. దిగుబడి పెరిగిన, దిగుబడి తగ్గిన మామిడి ధరలు స్థిరంగా లేకపోవడంతో రైతులు ఏటా నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. గతేడాది 25 శాతానికి మించి మామిడి పంట రానప్పటికీ తోతాపురి రకం టన్ను రూ.15 వేలకు మించి అమ్ముడుపోలేదు. ఈ ఏడాది పంట దిగుబడి పెరిగే అవకాశం ఉన్న పల్ప్ ఫ్యాక్టరీల్లో 20 శాతానికి మించి పల్ప్ నిల్వలు ఎగుమతులకు నోచుకోకుండా ఫ్యాక్టరీలకే పరిమితమైంది. ఈ పరిస్థితుల్లో తోతాపురి సీజన్ మొదట్లో టన్ను 15,000 నుండి13,000 లోపే అవకాశముందని రైతులు అంచనా వేస్తున్నారు. మామిడి రైతును ఆదుకునేలా ప్రభుత్వం గుజ్జు పరిశ్రమల యజమానులు, రైతు సంఘాలు మామిడి రైతులతో సమావేశం నిర్వహించి ధర నిర్ణయించాలని, గుజ్జు పరిశ్రమల సిండికేట్ అరికట్టాలని, ఇతర రాష్ట్రాల నుండి మామిడి పంట జిల్లాలోకి ప్రవేశించకుండా జిల్లాలోని మామిడికి గిట్టుబాటు ధర కలిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల 14వ తేదీ సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సెలవు దినం కావడంతో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

రేపు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : ఈనెల 14వ తేదీ సోమవారం భారతరత్న రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని మెసానికల్ గ్రౌండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగునని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు దర్గా సర్కిల్లో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పుష్పాలంకరణ అనంతరం అంబేద్కర్ చిత్రపటంతో దర్గా సర్కిల్ నుండి మెసానికల్ గ్రౌండ్ వరకు ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని, అనంతరం సభా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ప్రజాసంఘాలు, ఎస్సీ,ఎస్టీ నాయకులు, సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు విద్యార్థులందరూ పాల్గొనవల్సిందిగా కలెక్టర్ ప్రకటనలో కోరారు.

పాఠశాలల విలీనం.. విద్యావ్యవస్థకు ప్రమాదం

రేపు ప్రజాప్రదర్శన..అంబేద్కర్ విగ్రహానికి వినతి

విలేకరుల సమావేశంలో వి.నాగరాజు, కందారపు మురళి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గత వైసిపి ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని, ఆ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117, 128 జీవోలను రద్దుచేసి విద్యా వ్యవస్థను గాడిలో పెడతామని నమ్మ బలికిన కూటమి ప్రభుత్వం, తీరా అధికారం చేపట్టాక పాఠశాలల విలీనాలతో విద్యా వ్యవస్థతో ఆడుకుంటూ పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తోందని ప్రజాసంఘాల నాయకులు కందారపు మురళి, వందవాసి నాగరాజు అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తిరుపతి జిల్లాలో 1868 పాఠశాలలు ఉన్నాయని, అందులో 900 స్కూళ్లను మూసేయడానికి వ్యూహాత్మకంగా అధికార యంత్రాంగం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల వద్ద బలవంతంగా లోపాయికారిగా తమకు అనుకూలంగా సంతకాలు చేయించుకుంటోందన్నారు. ప్రతి పంచాయతీలో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నాం అంటూ ఇందులో విలీనం చేయడానికి భారీ కుట్ర చేస్తున్నారన్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సమాచారాలు పంపుతూ ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. ఓ పాఠశాలలో 45 మంది విద్యార్థులు ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకొని కొనసాగిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వ పెద్దలు 60కి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలను మూసివేయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ చర్యతో ఎంతోమంది ఉపాధ్యాయులను తొలగించే కుట్ర జరుగుతుందన్నారు. 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మైదానం నుండి ప్రజా ప్రదర్శనగా బస్టాండ్ వరకూ వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇస్తామన్నారు. సమావేశంలో నాయకులు సాయిలక్ష్మి, రవి, మాధవ్, జయచంద్ర, యుగంధర్ పాల్గొన్నారు.

ఆస్తి పన్నుపై 50శాతం వడ్డీ రాయితీ

ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగింపు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : నగరపాలక సంస్థ పరిధిలో 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నుపై 50 శాతం వడ్డీ రాయితీ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు (ఏప్రిల్ 30వ తేదీ) వరకు పొడిగించిందని నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ చెప్పారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి పన్ను బకాయిలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పన్ను బకాయిలను చెల్లించి వడ్డీలో 50శాతం రాయితీ పొందాలన్నారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను ఈ నెలాఖరులోగా ముందస్తుగా ఏక మొత్తంగా చెల్లించిన వారికి అసలులో 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. సెలవు రోజుల్లోనూ నగరపాలక కార్యాలయంలోని పురసేవ కౌంటర్లు తెరిచి ఉంటాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

ప్రతిభ చాటిన టికేసి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు టికేసి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ చాటారని, 77శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ కన్నయ్య తెలియజేశారు. బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎం.గాయత్రి 1000 మార్కులకు 937 మార్కులు, ల్యాబ్ టెక్నీషియన్(ఎంఎల్టి) కోర్సు విద్యార్థి తబస్రీ 982 మార్కులు సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థి త్రివేణి 470 మార్కులు 443 మార్కులు, రెండవ సంవత్సరంలో 325 మంది విద్యార్థులు పరీక్ష రాయిగా 250 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అలాగే ఎంఎల్టి గ్రూపుకు చెందిన వైష్ణవి 500 గాను 490 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం టాపర్గా త్రివేణి 470 గాను 443 మార్కులు, సెకండియర్ టాపర్గా సౌందర్య 1000 మార్కులకు 862 సాధించి నిలిచారు.

'విజ్ఞానసుధ' విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో విజ్ఞానసుధ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ఛైర్మన్ శ్రీధర్ తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో భవ్య 463, సీసీలో సత్య 468, ఎంఈసిలో మోక్షిత్ 459, బైపీసీ విభాగంలో గ్రేస్ 424 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో జాహ్నవి 984, సీఈసీలో అనుష్క 932, బైపీసీలో యశ్వంత్ 891, ఎంఈసిలో ప్రవల్లిక 906 మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల ఛైర్మన్ శ్రీధర్ అభినందించారు.

టౌన్ టాపర్ 'పిఎస్ఎన్ శ్రీ వివేకానంద'

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మురుగానిపల్లి పిఎస్ఎన్ శ్రీవివేకానంద ద్వితీయ సంవత్సరం విద్యార్థి నికిత 990 మార్కులు సాధించి టౌన్ టాపర్గా నిలిచారు. శనివారం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో పిఎస్ఎల్ శ్రీ వివేకానంద కళాశాల విద్యార్థులు మొదటి ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో జుహీద్ రాజ్ 466, రవల్లిక 465, రోషిని 464, లక్ష్మీ ప్రసన్న 464, సాయి తోషిత్ 464, నక్షత్ర 463, జ్యోతిష్ 463 మార్కులు సాధించారు. అలాగే బైపీసీ విభాగంలో పూర్ణిమ 404, వరుణ్ సందేశ్ 396, సీఈసీ విభాగంలో దీప 426, సంజయ్ 423, తేజ 401 మార్కులు సాధించగా ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో నికిత 990, సాహిత్ 989, వాసవి 989, ఐశ్వర్య 987, లిఖిత 987, ప్రశాంతి 986, పల్లవి శ్రీరామన్ 986, గణేష్ 985, పల్లవి 985, వినీత్ 985, ఆశ్రిత 984, మోనిష్ 984, నరేంద్ర తేజేష్ 984, కుశాల్ 984, తేజ 984, లిఖిత 983, బైపిసి విభాగంలో రేష్మ 960, జ్యోతిక 949, సీఈసీ విభాగంలో పూర్ణిమ 962, వనుష్క 959 మార్కులు సాధించినట్లు తెలిపారు. 900కు పైగా మార్కులను 327మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నాగరాజు శెట్టి అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ

ఇంటర్ ఫలితాల్లో ఆర్కే విజయకేతనం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో రుక్మిణి కృష్ణస్వామి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసారని కళాశాల కరస్పాండెంట్ డీకే బద్రీ నారాయణ, ప్రిన్సిపాల్ రమేష్ బాబు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో పూజ 434 మార్కులు సాధించారని అలాగే జస్విత 423, ఆశ 419, ఎంపీసీ విభాగంలో పూజశ్రీ 464, శ్యామ్ 459, చరణ్ 459, శాలిని 458, ఎంఇసి విభాగంలో నాగ గాయత్రి 488, నితిన్ 486, మనోజ్ కుమార్ 485, సిఇసి విభాగంలో లావణ్య 465, సునీల్ 463, లికిత 457 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో గుణశ్రీ 989, ముంతాజ్ 985, హేమంత్ కుమార్ 977, భావన 973 ఎంఈసి విభాగంలో పవిత్ర సాయి 977, హితేష్ 965, మోహన దుర్గ 960, బైపీసీ విభాగంలో సుమలత 979, సిద్ధిక 969, అఫ్రీన్ 965 మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను అధ్యాపకులను కరస్పాండెంట్ బద్రీ నారాయణ, ప్రిన్సిపాల్ రమేష్బాబు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ డీకే బద్రీ నారాయణ, ప్రిన్సిపాల్ రమేష్ బాబు

ఇంటర్ ఫలితాల్లో..

శ్రీ వివేకానంద విజయకేతనం



విద్యార్థుల అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్లు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: శనివారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో చిత్తూరు నగరంలోని మురుగానుపల్లి శ్రీవివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్స్ భాస్కర్ నాయుడు, మహేంద్ర కుమార్ తెలిపారు. ఎంపీసీ విభాగంలో సాయి లహరి 466, బైష్ణవ్ 466, వీణ సాయిశ్రీ 465, మౌనిక 465, లోకప్రియ 465, బాలాజీ 465, నేతాజీ 464 మార్పులు సాధించారని తెలిపారు. అలాగే బైపీసీ విభాగంలో గౌతమి 431, జాస్మిన్ 417, సరోన్ 416, శైలజ 413 అలాగే సీఈసీ విభాగంలో చందు 465, ఢిల్లీ రాణి 465, రిహానా 443 వీరితో పాటు 400 మార్కులకు పైగా 172 మంది విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందించి ఉత్తమ మార్కులు సాధించేందుకు కృషిచేసిన అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో కావ్య 990, భావన 987, చక్రదీప్ రెడ్డి 986, స్వాతి 986, దిశా హరిణి 985, హేమేశ్వర్ 984, లాస్య 984, బాలు 984, మోహిత్ 983, బైపిసి విభాగంలో గాయత్రి 980, నిర్మల్ కుమార్ 973, శైలు 967, సాయి కిషోర్ 952, రూపిన 947 మార్కులు సాధించగా సీఈసీ విభాగంలో జాహ్నవి 960, లోహిత 943, యమున 942 వీరితోపాటు 900 మార్కులకు పైగా 73 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు.

ఉత్తమ ఫలితాలకు నెలవు విద్యా కళాశాల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇంటర్ బోధనలో ఉత్తమ ఫలితాలకు నెలవుగా విద్యా జూనియర్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ నవీన్ తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో బైపిసి ద్వితీయ సంవత్సరం రోహిత్ 961, ఒకేషనల్ కోర్సులు చందన 957, ఇందు 947, లక్షిత 946, హాసిని 946 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ఇంటర్ ఒకేషనల్ మొదటి సంవత్సరం ఫలితాల్లో వైష్ణవి 474, చామంతి 460, నదియ 459, హారిక 458, విగ్నేశ్వరి 455 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 36 మంది విద్యార్థులు 75శాతం పైగా మార్కులు సాధించగా, సెకండ్ ఇయర్ ఫలితాల్లో 57మంది విద్యార్థులు 60 శాతం మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తం మార్కులు సాధించిన విద్యార్థులకు అధ్యాపకులకు కరస్పాండెంట్ నవీన్కుమార్ అభినందనలు తెలిపారు.

విజయం విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఇంటర్ పరీక్షా ఫలితాల్లో విజయం జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజ మూర్తి తెలిపారు. శనివారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వేణి 465 మార్కులతో నగర ద్వితీయ ర్యాంకు సాధించారని, అలాగే రాజశ్రీ 464, పవన్ కుమార్ 463, బైపీసీలో జోష్న 426, ఎంఇసి విభాగంలో భవ్యశ్రీ 492, స్టేట్ ఫస్ట్ ర్యాంక్, గుణశ్రీ 486, సీఈసీలో సుమంత్ కుమార్ 476, కాసిం అబ్బాస్ 573 సాధించినట్లు తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో సాయి 986, గాయత్రి 983, పవన్సాయి 979, బైపీసీలో సుమిత్ర 962, శిరీష 952, తన్మయి 974 మార్కులు సాధించగా వీరితోపాటు 950 మార్కులుపైగా 67 మంది సాధించారని, 900 పైగా 156 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం 450 పైగా 64 మంది విద్యార్థులు, 400 పైగా 153 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఉత్తం ఫలితాలు సాధించిన విద్యార్థులను విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజ మూర్తి, డైరెక్టర్ శైలజ మూర్తి అభినందించారు.

సత్తా చాటిన కుప్పం విద్యార్థులు

ప్రజాశక్తి- కుప్పం రూరల్

ఎంఎఫ్సి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల మొదటి సంవత్సరంలో విద్యార్థులు 500 మార్కులకు గాను అనూష 497, అభినయశ్రీ 495, భవ్యశ్రీ 494 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించగా, రెండవ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో 1000 మార్కులకు వి.సుస్మిత 976, లలిత రాణి 972, పూజ 970, తబ్బసం 969, సుస్మిత 968 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో 62శాతం, 2వ సంవత్సరంలో 74శాతం విద్యార్థులు ఉత్తీర్ణత శాతాన్ని సాధించారు.

ఐఆర్ఎమ్ జూనియర్ కళాశాల..

ఐఆర్ఎమ్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో ఎంపీసీలో 470 మార్కులకు జి.సుప్రియ 460, ఏ.సాయిచరణ్ 447, వి.యశ్వంత్ కుమార్ 406, బైపీసీ గ్రూపులో 440 మార్కులకు ఎం.ఉమేసభ 394, పి.యశస్విని 386, ఎం.హరిప్రియ 351, ఎంఈసిలో 500 మార్కులకు జి. విద్యాధరిని 452, వి.విద్య రెడ్డి 427, సిఇసి గ్రూపులో వి.పూర్ణిమ 460, పి.పల్లవి 450, ఆర్.నందిని 443 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు ఎంపీసీలో ఎన్.శ్రేయ 985, వి.మౌనిక 955, ఆర్.మోహిత 950, బైపీసీలో ఎస్.మేఘన 930, బి.కోమల 911, ఏ.సహన 909, సీఈసీలో ఎల్.నందిని 925, బి.రాగిణి 918, ఎం.గుణ వర్షిని 912, ఎంఈసిలో ఎం.ధనుష్ కుమార్ 897 మార్కులతో విజయకేతనం ఎగురవేసినట్టు కళాశాల చైర్మన్ బిఎం.దయానిధి తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఐఆర్ఎమ్ కళాశాల చైర్మన్ బిఎం. దయానిధి

వికాస్ జూనియర్ కళాశాల

వికాస్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు గాను బైపిసి విభాగంలో ఎం.అర్షియా 983, కె.సుమిత్ర 971, ఎంపీసీలో కెబి. మేఘనప్రియ 981, ఎం.చిత్ర 961, హర్షిత 931, సిఇసి విభాగంలో నాగవేణి 934, అరుణ్ 914, మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు నదియా 420, సీఈసీ విభాగంలో 500 మార్కులకు జ్యోతిక 468, ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాయత్రి 435, ముకుంద 431, శిరీష 429, పూజిత 418, వేణుగోపాల్ 414 మార్కులు సాధించినట్లు కళాశాల చైర్మన్ మంజునాథ్ తెలిపారు.

కుప్పం జూనియర్ కళాశాల

బిసిఎన్ విద్యాసంస్థలలో భాగమైన కుప్పం జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 1000 మార్కులకు ఎంపీసీలో గంగ 985, బైపిసిలో దీపిక 982, సీఈసీలో ఫైజా 947, ఎంఈసిలో అనుతెంద్రాల్ 911 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 470 మార్కులకు రాశి, నిత్యానందిని 462, బైపీసీలో 440 మార్కులకు చిత్ర 432, చార్మి 431, ఎంఇసిలో500 మార్కులకు నయన శ్రీ 488, సీఈసీలో గీతాంజలి 476 మార్కులు సాధించినట్లు కళాశాల చైర్మన్ బిసి.నాగరాజు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, కళాశాల యాజమాన్యం ఆయన అభినందించారు.

'విద్యానికేతన్' విద్యార్థినికి స్టేట్ 5వ ర్యాంక్

లోధీ నఫీసా అలీఖాన్

ప్రజాశక్తి- వి కోట: శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రమైన వికోటలోని విద్యానికేతన్ కాలేజీలో మొదటి సంవత్సరం ఎంపీసీలో లోధీ నఫీసా అలీఖాన్ 463/470 మార్కులు సాధించి మండలంలో మొదటి ర్యాంకు, రాష్ట్ర వ్యాప్తంగా 5వ ర్యాంకు సాధించింది. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దామోదర్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా స్థానిక వాణి జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ గ్రూపు విద్యార్థిని దర్శిని 982/1000, బైపిసి గ్రూప్లో అంకిత 940/1000 సాధించారు. ఇదే కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం బైపిసి గ్రూపులో మునీరా 435/500 స్టేట్ 3వ ర్యాంకు, సీఈసీ గ్రూప్కి చెందిన హారిక 487/500 స్టేట్ 2వ ర్యాంక్ సాధించారు. కళాశాల చైర్మన్ డిఆర్.బాలగుర్నాథ్ విద్యార్థులను అభినందించారు.

ఉత్తమ ఫలితాలకు కేరాఫ్ 'శ్రీ విద్యా వికాస్'

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ ఇంటర్ పరీక్ష ఫలితాలు శ్రీవిద్యా వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కరస్పాండెంట్ ప్రకాష్ చంద్ర రెడ్డి తెలిపారు. ఇంటర్ మొదటి, ద్వితీయ పరీక్షా ఫలితాల్లో జూనియర్ బైపీసీ విభాగంలో ఎంఎస్ జ్యోష్న 435 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు, నికిత 431 రాష్ట్రస్థాయిలో ఆరవ ర్యాంకు సాధించారని తెలిపారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో గజ శ్రీవాణి 984, సీఈసీ విభాగంలో సోనియాశ్రీ 973మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బంధాన్ని కళాశాల కరస్పాండెంట్ ప్రకాష్ చంద్ర రెడ్డి అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్ ప్రకాష్ చంద్రరెడ్డి

ఇంటర్‌లో ఆర్‌కెఎస్‌ఆర్ 51 శాతం ఉత్తీర్ణత

కార్వేటినగరం ఆర్‌కెఎస్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్స్

ప్రజాశక్తి -కార్వేటినగరం: ఇంటర్‌లో ఆర్కె ఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 51 శాతం ఉత్తీర్ణత సాధించిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. శనివారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో కళాశాల మొత్తం 51 శాతం ఫలితాలు సాధించిందన్నారు. మొదట సంవత్సరం 46 శాతం, ద్వితీయ సంవత్సరం 57 శాతం ఫలితా లు సాధించా యన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి ఆర్‌బీ నరసింహారాజు వెయ్యికి 906 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా, ద్వితీయ బైపీసీ విద్యార్థిని ఎ భువనేశ్వరి 892 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారని, శివప్రసాద్ 858 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎస్ వాసవి 470కు 421 మార్కులు, ఎస్‌కె 404 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారని, ప్రథమ సంవత్సరం వొకేషనల్ కోర్సుల్లో కె మేనక 500 కు 466 మార్కులు, ద్వితీయ సంవత్సరం సీఈసీ ఆర్. వైష్ణవి వెయ్యికి 874, లిఖిత 441 మార్కులు సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

మండలంలో కేజీబీవీ స్కూలు ప్రథమ స్థానం

ఉత్తమ ర్యాంకు సాధించిన కేజీబీవీ స్కూలు విద్యార్థినులు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: ఫస్ట్ ఇయర్‌లో 440 మార్కులకు ఎస్ సిద్దిక కేజీబీవీ స్కూల్ కమనపల్లెలో 400 మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించింది. ద్వితీయ సంవత్సరంలో యస్ స్వప్న 917 మార్కులు, కే స్వాతి 888 మార్కులు, ఏ సుప్రియ 852 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. కమ్మనపల్లి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ లో గగన శ్రీ 960 మార్కులు, దివ్యశ్రీ 935 మార్కులు, ఎం రాజేష్ 899 మార్కులు సాధించారు.

ఇంటర్‌లో విజ్ఞాన్ 79 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ జూనియర్ కళాశాల 79 శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు కరస్పాండెంట్ వెంకటాచలం తెలిపారు. తమ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థి విద్యార్థులు 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్ గాయత్రి 937/1000, ఈ అనిత 937/1000 మార్కులు సాధించా రు. సీఈసీలో బి జస్వంత్ 879/1000 మార్కులు సాధించారని మొదటి సంవత్సరం ఫలితాల్లో 57 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఈ ఫలితాలకు కృషి చేసిన కళాశాల అధ్యాపక బృందం ధన్యవాదాలు తెలిపారు.

ప్రథమ స్థానంలో మోడల్ స్కూల్ కమ్మనపల్లి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ కమ్మనపల్లి మండలంలో మొదటి స్థానంలో కమ్మనపల్లి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ఫస్ట్ ఇయర్ లో మీనాక్షి 470కు 422 మార్కులు , భవ్య శ్రీ 440కు 424. మార్కుల, అరవింద్ 500కు 442 మార్కులు పొందారు. ద్వితీయ ఇంటర్‌లో గగన 1000/960 మార్కులు , దివ్యశ్రీ.1000/ 935 మార్కులు, ఎం రాజేష్ 1000/899 మార్కులు సాధించారు. ద్వితీయ స్థానంలో కెజీబీవీ స్కూల్ కమనపల్లిలో సిద్దిక ఫస్ట్ ఇయర్‌లో 440/400 మార్కులు సాధించింది. సెకండ్ ఇయర్లో యస్ .స్వప్న 1000/ 917 మార్కులు పొందింది. కే స్వాతి 1000/888 మార్కు లు , ఏ సుప్రియ .1000/852 మార్కులు సాధించారని తెలిపారు. మండలంలోని జూనియర్ కళాశాలలో ప్రైవేటు పాఠశాలకు దీటుగా మార్కులు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ మోడల్ స్కూలు అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అనిత ఇంటర్మీడియట్ ఫలితాల్లో పాఠశాలలో మొట్ట మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోను ద్వారా అభినందనలు తెలిపారు.

మదర్ థెరిసా కళాశాల విద్యార్థులకు స్టేట్ ర్యాంక్

టాపర్లను అభినందిస్తున్న మదర్ థెరిసా కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి -గంగవరం: మదర్ థెరిసా విద్యా సంస్థల్లో ఇంటర్ చదివిన విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించి నట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ రవీంద్ర బాబు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ సాయి బృందా వెయ్యి మార్కులకు 990 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు సాధించిందని పేర్కొన్నారు. బైపిసి ధనలక్ష్మి 979 మార్కులు సాధించి టౌన్ టాపర్, ఫాతిమా సిఇసి 957 టాపర్‌గా నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో డి హరిత ఎంపీసీ 470 మార్కులకు 466 , సహిత బైపిసిలో 440కి 432 మార్కులు, నిర్మా సైదా 500కు 487 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని కళాశాల మొత్తంలో అధిక స్థాయిలో విద్యార్థులు పాస్ అయినందుకు విద్యార్థులను అభినందించినట్లు తెలిపారు.

మెరిసిన ఆణిముత్యం భరత్

ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలం గుంతలు చేను గ్రామానికి చెందిన తులసి రామకృష్ణారెడ్డిల కుమారుడు భరత్ గ్యారంపల్లిలో ఏపీఆర్‌జెసీ ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. శనివారం ప్రకటించిన ఫలితాలలో రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించారని గ్రామస్తులు తెలిపారు. ఆ ఊరు ప్రజలు , చదువు చెప్పిన గురువులు ఆ విద్యార్థికి అభినందనలు తెలిపారు.

మధు అండ్ శ్రీవాణి విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి -గంగవరం: 2025 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫరీక్షా ఫలితాలలో మధు అండ్ శ్రీవాణి విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని ఆ కళాశాల ఛైర్మన్ కే కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో ఎం. చేతన 988 / 1000, ఎస్ కరిష్మా 986/1000 , బుష్రా ఫాతిమా 985 / 1000 మార్కులు సాధించారని తెలిపారు. బైపిసిలో ఎస్. అల్బిఇన్ 987 / 1000 , రోషిని 986 /1000 , జయశ్రీ 985/1000 మార్కులు పొందారన్నారు. సిఇసి లో ఎస్ ఫిజా అంజుమ్ 970/1000 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కే సానియా 463/ 470, కే సుచరిత 461/470 , ఆర్ యశశ్రీ 460 /470, రిజ్వానా 460 / 470 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీలో జి. సమీరా 431 / 440, సాజియా 428 / 440 మార్కులు పొందారని తెలిపారు. సిఈసిలో పి ప్రీతి 488 / 500 , టీఎస్ ఫాతిమా 482/500 మార్కులు సాధించారన్నారు. ఎం ఇసిలో కవిత 486 / 500, కాజల్ 480/500 మార్కులు సాధించారు. ఈ ఫలితాలలో ద్వితీయ సంవత్సరంలో 900 పైగా 55 మంది విద్యార్థులు, ప్రథమ సంవత్సరంలో 400 పైగా 66 మంది విద్యార్థులు సాధించారు. ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను ,అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సిపి శ్రీవాణి అభినందించారు.

సదుం విద్యార్థినుల ప్రతిభ

ఉత్తమ ప్రతిభ చూపిన ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థినులు

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: సదుం జిల్లా పరిషత్ జూనియర్(బాలికలు) కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పి. రెడ్డి ప్రవీణ, సిఈసి లో 808 మార్కులు, కె. హర్షిత, ఎంపీసీలో 807 మార్కులు, బి. సంగీత సిర్వి ఎంపీసీలో 805 మార్కులు సాధించారు. వీరి కృషి పట్ల ప్రిన్సిపాల్ జయకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు బాలికలను అభినందిం చారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో బాలికలు 81 శాతం మార్కులు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ వై విజయ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆయన అభినందించారు.

'శ్రీ వివేకానంద' విజయ దుందుభి

శ్రీ వివేకానంద కళాశాల టాపర్స్

ప్రజాశక్తి -గంగవరం: గంగవరం మండలం లోని సాయిబాబా టెంపుల్ ఎదురుగా వున్న శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలోని విద్యార్థులు మొదటి, ద్వితీయ జిల్లా స్థా యి మార్కులు సాధించారు. ఈ కళాశాల లో ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో అఫ్సా అంజుమ్ 453/470, నూర్ షావలి 445/470, బారీర అంజుమ్ 438/470 మార్కులు సాధించారు. బైపీసీలో అంజలి 403/440, విష్ణు 403/440 మార్కులు సాధించారు. సిఈసిలో సి, మౌనిక 437/500, ఎస్ దివ్య 422/500, బి హేమాశ్రీ 421/500 మార్కులు సాధించారు. ఒకేషనల్ గ్రూపులో ఎన్ గణేష్ 474/500, పి దివ్యశ్రీ 471/500, ఏం హిమబిందు 457/500 మార్కులు పొందారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్. మల్లికాఖానమ్ 984/1000, టి. లహరిక 971/1000, ఎస్. సహిస్తా 947/1000 మార్కులు సాధిం చారు. బైపీసీ గ్రూపు లో ఐ గుణశ్రీ 920/1000 ఎం. పావని 902/1000 మార్కులు సాధిం చారు. సిఈసి బి ఇందు 884/1000, జి ఆర్ మహేంద్ర 871/1000, ఏ అను 852/1000 మార్కులు పొందారు. ఒకేషనల్ గ్రూపులో జి ప్రతాప్ 865/1000, ఆర్ హేమంత్ 848/100, పి భాను ప్రసాద్ 822/1000 మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయానికి సహకరించిన అధ్యాపక బృందానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కళాశాల కరస్పాండెంట్ జి శ్రీనివాసులు నాయుడు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

'బాలికల ఉన్నత పాఠశాల ప్లస్' ఉత్తీర్ణత 60 శాతం

ప్రజాశక్తి- కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్‌లో 60 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం గాయత్రీదేవీ తెలిపారు. శనివారం ఇంటర్ ద్వితీయ, ప్రథమ పరీక్షా పలితాల్లో ప్లస్ కళాశాలలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారని హెచ్‌ఎం కొనియాడారు. ఈ క్రమంలో భాగంగా ద్వితీయ సంవత్సరం బి. మదుర మీనాక్షి (బైపీసీ) 951 మార్కులు, కే.మీన 928, బి. అనిత 901, సీఈసీ విద్యార్థిని ఎం రోహిత 841 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో కే రిషీత 413, ఎం. లహరి 396 మార్కులు సాధించారు.

లక్ష్మీనరసింహా కళాశాలలో..

ఇంటర్ ఫలితాల్లో శ్రీలక్ష్మీనరసింహా కళాశాల విద్యార్థులు 977 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు ఆ కళాశాల డైరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం సీ ఢిల్లీఐశ్వర్య 977(ఎంపీసీ), పి దిలీప్ కుమార్ 974 (ఎంపీసీ), కే హారిక 968(బైపీసీ), ప్రథమ సంవత్సరానికి చెందిన భవితశ్రీ 452 (ఎంపీసీ), దిలీషా 445(ఎంపీసీ), ధరణి 303 బైపీసీ) మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారని తెలిపారు.

ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు నియోజకవర్గం జగమర్ల పంచాయతీ దేవళంపేట గ్రామంలో వెయ్యి 1000 సంవత్సరాల పురాతన చరిత్ర గల వందన మల్లేశ్వర స్వామి దేవాలయం పునః ప్రతిష్ట మహా కుంభాభిషేకం ఫిబ్రవరి 24వ తేదీన ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం మధ్యాహ్నం 12 గంటలకు మహా మండల పూజ పూర్ణాహుతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు రైస్ మిల్లు శ్రీనివాసులు సిడిసి కుమారు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - ఎస్‌ఆర్ పురం : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్‌ఆర్ పురం ఎస్ఐ సుమన్ కథనం మేరకు..శుక్రవారం రాత్రి చిత్తూరు పట్టణం కట్టమంచి లోని వినాయక గుడి వీధిలోని చిన్నబ్బ కుమారుడు జి షణ్ముగం (44) తన స్కూటీలో తన భార్య నాగవేణి కోసం బయలుదేరాడు. ఎస్‌ఆర్‌పురం మండలం ఒడ్డుపల్లి గ్రామంలో తమ పిల్లల వద్ద వున్న భార్య కోసం చిత్తూరు నుండి బయలుదేరాడు. మార్గ మధ్యంలో 49 కొత్తపల్లి మిట్ట దాటిన తర్వాత సిఎస్ఐ స్కూలు సమీపంలో అతివేగంగా రావడం వల్ల స్కూటీ అదుపుతప్పి రోడ్డుపై పడి తలకి, కుడి కాలుకి బలమైన రక్త గాయాలై పడి ఉండడంతో చుట్టుపక్కల గ్రామస్తులు చూసి అతడిని 108 సాయంతో చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు షణ్ముగం అప్పటికే మృతి చెందాడని ధ్రువీకరించారు. మృతుడు షణ్ముగం భార్య నాగవేణి ఫిర్యాదు మేరకు ఎస్‌ఆర్ పురం పోలీసులు శనివారం ఫిర్యాదు చేశారు. అతని మరణానికి సంబంధించిన కారణాలు కనుక్కొని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమీపంలో ఒకారు రెండు రోజుల క్రితం అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంగతి విదితమే. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం చికిత్స పొందుతున్న దొరస్వామి మృతి చెందాడు. గంగాధర నెల్లూరు మండలం పాత వెంకటాపురానికి చెందిన దొరస్వామి ఇంటికి బెంగళూరుకు చెందిన నాగరాజు కారులో శుక్రవారం వచ్చారు. తూగుండ్రంలో పని వుందని చెప్పి అదే రోజే మళ్లీ నాగరాజ్‌తో పాటు దొరస్వామి , ఆ గ్రామానికి చెందిన భాస్కర్ కలిసి కారులో బయలు దేరారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమీపంలో కారు వచ్చేసరికి శునకాల గుంపు ఒకసారిగా వారి కారుకు అడ్డంగా రావడంతో ఆ వేగాన్ని నియంత్రించలేక కారు అదుపు తప్పి రోడ్డు పక్కనే వున్న టేకు చెట్టుకు వేగంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో కారులో ఉన్న దొరస్వామి, నాగరాజు లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ కారులో ఉన్న మరో వ్యక్తి భాస్కర్ స్వల్ప గాయాలకు గురయ్యారు. కారు ప్రమాదాన్ని స్థానికులు గుర్తించి వెంటనే ఫోన్ చేసి అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ దొరస్వామి శుక్రవారం సాయంత్రం మృతి చెందగా, గాయపడిన వారిలో నాగరాజ పరిస్థితి విషమంగా వుండడంతో తిరుపతి నారాయణ హాస్పిటల్ కి తరలించారు. మృతుడు కుమారుడు మధు గంగాధరనెల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు ఇన్‌ఛార్జి సీఐ శ్రీనివాసంతి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - వికోట : పలమనేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైసిపి నేత యన్ వెంకటే గౌడ జన్మదిన వేడుకలను వారి అబి మానులు శనివారం ఘనం గా నిర్వహించారు. మండల వైసిపి కన్వీనర్, ఎంపీపీ యువరాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం వి కోటలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టి ఆనందోత్సాహాల మధ్య వెంకటేగౌడ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇదే రోజు మండల వైస్ ఎంపీపీ తమీంఖాన్ పుట్టినరోజు కావడంతో రెట్టింపు ఉత్సాహంతో అభిమా నులు సంబరాలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పేదలకు అన్నదానం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంచి పెట్టారు. వికోట లోని అనాథ ఆశ్రమంలో పేద పిల్లలకు బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజుతో పాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, యూత్ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలమనేరు: మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ్ పుట్టినరోజు వేడుకలను పలమనేరు పట్టణ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి, పలమనేరు రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మాజీ పట్టణ కన్వీనర్లు మండే సుధా, ఎస్కెఎస్ జాఫర్ ,మురళీకృష్ణ, వైసీపీ శ్రేణులు పాల్గొని కేకులు కట్ చేసి అన్నదానం నిర్వహించారు.

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ జన్మదిన వేడుకలను శనివారం వైసిపి మండల అధ్యక్షులు బాగా రెడ్డి ఆధ్వర్యంలో మండల వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ జంక్షన్ లో వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి భారీ కేకున కట్ చేశారు. అనంతరం వెంకటే గౌడ జన్మదిన వేడుకలు నిర్వహించారు. దీనిపై వైసిపి మండల శ్రేణులు ఆనంద వ్యక్తం చేస్తూ అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు శంకరప్ప, వైస్ ఎంపీపీ జీడిపప్పు వైసిపి ఎంపీటీసీలు సర్పంచులు వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మండల వైసీపీ అధ్యక్షులుగా వెంకటరెడ్డి

కెఆర్‌వెంకటరెడ్డి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధ నెల్లూరు మండల వైసీపీ అధ్యక్షులుగా నెల్లేపల్లె పంచాయతీ చిన్నమిట్టపల్లి గ్రామానికి చెందిన కెఆర్ వెంకటరెడ్డిని నియమిం చినట్లు తాడేపల్లి వైసీపీ కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయి. గతంలో మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్న పూర్ణచంద్రారెడ్డి వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఆ పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృపా లక్ష్మికి, మాజీ రాష్ట్ర ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అందరి నాయకు లు, కార్యకర్తలు సహకారంతో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలు తీసుకుంటే ఎప్పటికప్పుడు ఆ చర్యలను ఖండిస్తూ ప్రజలకు అండగా నిలస్తామన్నారు.

ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పం పట్టణంలోని పిఈఎస్ అర్బన్ హెల్త్ సెంటర్ లో లయ న్స్ క్లబ్ ఆఫ్ వారియ ర్స్ నిర్వ హించిన ఉచిత కంటి వైద్య శిబి రం విజయ వంతంగా ముగిసింది. క్లబ్ ఆరంభం నుండి ప్రతి నెల రెండవ శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 100 మంది పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ సలహాదారు మహేష్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో పాల్గొన్న వారిని పరీక్షించిన వైద్యులు 18 మందిని శస్త్ర చికిత్స కు ఎంపిక చేశారని తెలిపారు. వీరికి త్వరలో పి ఈ ఎస్ ఆసుపత్రిఓ ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య సిరానికి సహకరించిన పిఈఎస్ యాజమాన్యానికి, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం, ప్రసాద్, కృష్ణమూర్తి, లియో అమిగోస్, కుప్పం డిగ్రీ కాలేజ విద్యార్థులు, పిఈ స్ వైద్య సిబంది పాల్గొన్నారు.


సతీ సమేతంగా ముఖ్యమంత్రిని కలిసినడాక్టర్ సుధీర్ (ఫైల్ ఫోటో)

ఘనంగా డాక్టర్ సుధీర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : ప్రముఖ వైద్యులు, పుర పాలక సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ సుధీర్ జన్మదిన వేడుకలను కుప్పం లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ తోపాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ద్రవిడ కూడలిలోని మారుమూల ప్రాంతమైన కుప్పం పట్టణంలో మొట్టమొదట కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించిన వైద్యుడిగా సుధీర్ సేవలను కొనియాడారు. వైద్యుడిగా మంచి పేరు ఘటించిన ఆయన కుప్పం పురపాలక సంఘం మొట్టమొదటి అధ్యక్షులుగా గెలుపొంది చరిత్ర సృష్టించారని, రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని, ముఖ్యంగా కుప్పం నియోజకవర్గ అభివృద్ధి బాబు తోనే సాధ్యమని గుర్తించి బాబు నాయకత్వంలో పనిచేస్తున్న వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని, అలాంటి వ్యక్తి మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నట్టు ఆయన అభిమానులతో పాటు టిడిపి నాయకులు కోరారు.

పంచాయతీ కార్మికుల పోరాటం సక్సెస్

ప్రజాశక్తి - రేణిగుంట

పంచాయతీ కార్మికుల సమ్మె మూడో రోజూ కొనసాగింది. అయితే 15వేల జీతం పెంచి, ఏప్రిల్‌నెల నుంచి అమలు చేసేందుకు రాతపూర్వక హామీని ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ సురేష్‌నాయుడు ఇవ్వడంతో తాత్కాలికంగా విరమించారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, రాధాక్రిష్ణలతో చర్చలు ఫలప్రదం అయ్యాయి.

సీనియర్ జర్నలిస్ట్ చంద్రశేఖర్‌కు మాతృ వియోగం

మా తల్లి గారైన ఏ వెంకట తిలకం

ప్రజాశక్తి -పుంగనూరు: సోమల మండల కేంద్ర ప్రజాశక్తి సీనియర్ జర్నలిస్టు పి ఆర్ చంద్రశేఖర్ తల్లి, విశ్రాంత ఉపాధ్యాయురాలు ఎ వేంకట తిలకం అనారోగ్యంతో శనివారం వేకువజామున మృతి చెందారు. ఈమె ఉపాధ్యాయురాలుగా మొదటి పోస్టింగ్ సదుం, తర్వాత సోమల, పెద్ద ఉప్పరపల్లి నంజంపేట, వడ్డీపల్లి, మల్లేశ్వరపురం తదితర ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయురాలుగా పనిచేసి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. వీరి తల్లి కూడా ఉపాధ్యాయురాలుగా ఉత్తమ పేరు సంపాదిం చుకుంది. ఈమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. కుమార్తె కూడా ఉపాధ్యాయు రాలే. ఈమె మృతి చంద్రశేఖర్ కుటుంబా నికి తీరని లోటని చిత్తూరు జిల్లా సిపిఎం కన్వీనర్ వాడ గంగరాజు, ప్రజాశక్తి మేనేజర్ సిఎస్ ప్రసాద్, డెస్క్ ఇన్‌ఛార్జి అవనిగడ్డ వనజ, దివ్య, బ్యూరో వలిగలం గోపిలు అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ మురళి, చౌడేపల్లి మండల విలేకరి రాజేష్, డివిజన్ ఆర్గనైజర్ రామాంజనేయులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

పత్రికలపై కక్ష అప్రజాస్వామికం

జర్నలిస్టుల ర్యాలీ

నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు

ప్రజాశక్తి -పుంగనూరు: కూటమి ప్రభుత్వం సాక్షి పత్రిక పై కక్ష కట్టి కేసులు కట్టి వేధించడం ఇది ప్రజాస్వామ్య విలువలకు గొడ్డలిపెట్టు వంటిదని ఏపీడబ్ల్యూజేఎఫ్ పుంగనూరు నియోజకవర్గ జర్నలిస్టులు పేర్కొన్నారు. సాక్షి పత్రిక ఎడిటర్, ఆరుగురు విలేకరులపై తప్పుడు కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ శనివారం స్థానిక ఇందిరా సర్కిల్ నుంచి ఆందోళన నిర్వహించారు. ఏపీడబ్ల్యూజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం, స్థానిక అధ్యక్షుడు సతీష్‌కుమార్‌రాజు, నియోజకవర్గంలోని సాక్షి విలేకరి పిఎన్ఎస్ ప్రకాష్, వసంత్ కుమార్ ఏపీడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. పత్రికాస్వేచ్ఛను కాపాడాలని, సాక్షి ఎడిటర్, విలేకరులపై కేసులు ఉపసంహరించాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ పట్టణంలోని ఇందిరాసర్కిల్ నుంచి ప్రారంభమై , బస్టాండు, పోలీస్‌స్టేషన్, గోకుల్ సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకుని, అక్కడ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. సీఐ రామ్‌భూపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ కేసులు తక్షణం ఉపసంహరించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాత్రికేయులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జర్నలిస్టులను అణగదొక్కాలని చూస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రసూల్, మణి బాబు, హిదాయతుల్లా, చంద్రారెడ్డి, కృష్ణమూర్తి, రెడ్డిప్రసాద్, శ్రీనివాసులు, అప్ప, సతీష్, సైపుల్లా, కార్తీక్, పురుషోత్తం, రెడ్డెప్ప, రాజేష్, భానుప్రకాష్, మహమ్మద్, జగన్, మహేష్, లోకేష్, దీపక్, యహతేశ్యామ్, మహేష్‌కుమార్, లక్ష్మీనారాయణ, షామీర్, హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.



నిఖితది పరువు హత్యే

చంద్రగిరి డిఎస్‌పి ప్రసాద్ వెల్లడి

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి మండలం నర్సింగాపురంలో బాలిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందిందన్న విషయం తమ దర్యాప్తులో పరువు హత్యగా తేలిందని చంద్రగిరి డిఎస్పి ప్రసాదరావు సిఐ సుబ్బరామిరెడ్డి చెప్పారు. చంద్రగిరి పోలీస్ స్టేషన్లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని నరసింగా పురం గ్రామంలో నివసిస్తున్న రజక కుటుంబానికి చెందిన చింతల సుజాత తన కుమార్తె నిఖిత (16) పక్క గ్రామమైన మిట్టపాలెం దళిత వాడలో ఉన్న అజయ్ తో ప్రేమలో పడి గర్భం దాల్చిందని, బలవంతంగా తల్లి అబార్షన్ చేయించిందని చెప్పారు. అజయ్‌తో తిరగకూడదని తల్లి తన కుమార్తెకు ఎంతగానో చెప్పింది. అయినప్పటికీ కుమార్తె తన మాట వినక పోవటంతో అజయ్ పైన పోక్సో కేసు నమోదు చేయించింది. దీంతో అజయ్ చిత్తూరు జైలులో మూడు నెలలు ఉండాల్సి వచ్చింది. జైలులో ఉన్నప్పుడే నిఖిత రెండు మూడు సార్లు అజయ్‌ని కలిసిందని తల్లి సమాచారం అందుకుంది. ఎంతకీ అజయ్‌ని విడవకపోవడం తల్లికి ఆగ్రహం కలిగిందని డీఎస్పీ తెలిపారు. ఇంటిలో ఉన్న కుమార్తెను కాళ్లు చేతులు కట్టివేసి నోరు ముక్కు గట్టిగా అదిమిపెట్టింది. కొంత సమయానికి గిలగిలా కొట్టుకుని నిఖిత ప్రాణం వదిలింది. తల్లి సుజాత ఎవరికి చెప్పకుండా తలుపు వేసుకొని తాళం వేసి తిరుమలలో పారిశుధ్యం పనికి వెళ్లి పోయింది. ఏమి తెలియనట్లు మరుసటి రోజు ఉదయం భర్తకు ఫోన్ చేసి కుమార్తెను నిద్రలేపి పాఠశాలకు పంపించమని చెప్పింది. భర్త వెళ్లి చూడగా కుమార్తె నిఖత విగతజీవిగా పడి ఉంది. తల్లి తిరుమల నుంచి వచ్చి బంధువుల సహాయంతో ఆటోలో తీసుకుని వెళ్లి స్మశానంలో ఖననం చేసింది. దీనిపైన గ్రామస్తులు అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. ప్రేమికుడు అజయ్ కూడా నిఖిత హత్య చేయబడిందని అనుమానపడ్డాడు. నర్సింగాపురం గ్రామా రెవిన్యూ అధికారి అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో పోలీసులు దర్యాప్తు చేశారు. పోలీసులు మృతురాలి తల్లి సుజాతను విచారించగా తన మాటను ధిక్కరించి నందుకే తాను నిఖితను హత్య చేసినట్లు వెల్లడించింది. తల్లి సుజాత ఇచ్చిన వాంగ్మూలంతో అనుమానాస్పద మృతిని పరువు హత్యగా పోలీసులు తేల్చారు. దీంతో తల్లిని అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు పోలీసులు తెలిపారు. మీడియా సమావేశంలో డిఎస్పి,సిఐతో పాటు ఎస్ఐ అనిత పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందించిన టిడిపి నాయకులు

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి -శాంతిపురం: స్థానిక టిడిపి కార్యాలయంలో ఆర్థిక సాయం కావలని దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు సిఎం సహాయ నిధి చెక్కులను శనివారం పంపిణీ చేశారు. రూ 7,55928 రూపాయలను నలుగురికి చెక్కుల రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విశ్వనాథ నాయుడు , క్లస్టర్ ఇన్‌ఛార్జిలు విజయరామ రెడ్డి , చంద్రశేఖర్ , యూనిట్ ఇన్‌ఛార్జి ఆంజనేయరెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్ , మాజీ ఎఎంసి వైస్ ఛైర్మన్ నాగరాజు , రమేష్ , కొలమడుగు పంచాయతీ అధ్యక్షులు మురుగేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రంలోని వెంకటేష్ పెరుమాళ్‌స్వామి ఆలయంలో శనివారం రమణీయంగా సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామి అమ్మవార్లను పల పుష్పాలతో అలంకరించి సీతారాముల వారికి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కుమారి మాచర్ల వీణచే కర్ణాటక సంగీతం, హరికథ కాలక్షేపాన్ని ఆలయంలో నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామస్వామి శేఖర్ మొదలి, ఆలయ అర్చకులు శివ స్వామి, గ్రామస్తులు పరిసర గ్రామస్తులు పాల్గొన్నారు.